ప్రజాశక్తి

మంగళవారం 15 ఆగస్టు 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడ, మచిలీపట్నంలో సిద్ధమైన ఐజిఎంసి స్టేడియం, పోలీసు పెరేడ్ గ్రౌండ్

ముగ్గురు పోలీసు అధికారులకు మెడల్స్

నేడు సిఎం చేతుల మీదుగా ప్రదానం







ప్రజాశక్తి-విజయవాడ : పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన నార్త్ డివిజన్ ఎసిపి రవికాంత్, దిశ పోలీస్టేషన్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న వివి.నాయుడు, మాచవరం సిఐ గున్‌రామ్ ఇండియన్ పోలీసు మెడల్స్ (ఐపిఎం)ను మంగళవారం ఐజిఎంసి స్టేడియంఒలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నారు.



బెజవాడ, బందరు ముస్తాబు

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ : 77వః స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు విజయవాడ, మచిలీపట్నం నగరాలు ముస్తాబయ్యాయి. విజయవాడలోని ఐజిఎంసి స్టేడియంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి వై.ఎస్జగన్మోహనరెడ్డి పాల్గొననున్నారు. దీంతో ఐజిఎంసి స్టేడియంతోపాటు నగరంలోని అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలు, విఎంసి కార్యాలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. రహదారులు విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి. రైల్వేస్టేషన్, ఎంజి రోడ్డు, రాజ్‌భవన్, బాపు మ్యూజియం, రేడియో స్టేషన్, విజయవాడ నగరపాలక సంస్థ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు చేసిన ముస్తాబుతో ఆకట్టుకుంటున్నాయి. వీటిని నగర వాసులు వీడియోలు, ఫొటోలు తీసుకుంటున్నారు. ఆయా ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు కూడా విద్యుత్ కాంతులతో దగదగలాడుతున్నాయి. అలాగే మచిలీపట్నం పోలీసు గ్రౌండ్స్‌ను స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కృష్ణాజిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మచిలీపట్నంలో పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌ను మూడు రంగుల జెండాలు, తోరణాలతో ముస్తాబు చేశారు. మంగళవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభివృద్ధి (మిగతా 6లో)



గడపగడపకు సంక్షేమం...


ప్రజలతో మాట్లాడుతున్న సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో నాలుగేళ్ళ జగనన్న పాలన గడప గడపకు సంక్షేమం ఇంటింటా ఆనందం అన్నట్లుగా సాగుతుందని, అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణం 1వ సచివాలయంలోని పెద్దాయన వీధి, యానాదుల కాలనీ, శివగంగ కాలనీల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు ఏ ప్రభుత్వం అమలు చెయ్యని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉన్నారని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న మంచి పేరును చూసి తట్టుకోలేక టిడిపి పచ్చ మీడియాను అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, కౌన్సిలర్ కొలగాని రాము, రాష్ట్ర పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చెని కుమారి, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చాపల వెంక టేశ్వర్లు, పట్టణ బీసీ విభాగం అధ్యక్షులు గుంజ లక్ష్మణ పాల్గొన్నారు.

బస్ పాసులు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామినేని విమలభాను ఫౌండేషన్ ద్వారా 50 మంది విద్యార్థులకు సంవత్సరం పాటు ఉండేలా ఉచితంగా బస్సు పాసులను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ అమ్మఒడి, విద్యా దీవెన వసతి దీవెన, విదేశీ విద్య వంటి పథకాలను ప్రవేశ పెట్టేది రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు అని తెలిపారు. పిల్లలను చదివించుకునే తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బస్ ప్రయాణం చేస్తూ స్కూల్స్‌కు వెళ్ళే పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లూర్దు మేరీ, నాయకులు త్రిమూర్తులు, గణితి కష్ణ, ఆర్టీసీ డిపో మేనేజర్ రఘురాం, స్కూల్ హెచ్ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఒప్పంద పత్రాలను చూపిస్తున్న కార్మికులు

కార్మికులకు అన్యాయం చేసే ఒప్పందాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - మైలవరం : ఉద్యోగ ఇంజనీర్లు, జెఎల్ఎం గ్రేడ్ 2 కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం జరిగే ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని యుఇఇయు రీజనల్ వర్కర్స్ ప్రెసిడెంట్ జె.అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదో తేదీన విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు ఎపి పవర్ జెఎసితో ఉద్యోగ, ఇంజినీర్ కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేసే ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని గణపవరం విద్యుత్ సెక్షన్ కార్యాలయం నుండి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు న్యాయపరమైన పిఆర్‌సి ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసి నేరుగా వేతనాలు ఇవ్వాలని, జెఎల్ఎం గ్రేడ్ 2 సచివాలయం ఉద్యోగులకు పిఆర్‌సి వర్తింపజేసి ఇవ్వాలని అన్నారు. కార్మికులకు న్యాయం చేసే 45 శాతం ఫిట్మెంట్, పెండింగ్‌లో ఉన్న మూడు డిఎల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎల్ఎం గ్రేడ్ టు పిల్లి రమేష్, కాంట్రాక్టు ఉద్యోగులు డి.జమలయ్య, వి.జయరాజు, టి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మనక్ అవార్డులపై శిక్షణ



ఇన్‌స్పైర్ మనక్ అవార్డులపై సైన్స్ పోస్టర్లు ఆవిష్కరణ చేస్తున్న ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్

ప్రజాశక్తి - నందిగామ : విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికితీసి వారిని భావి భారత శాస్త్రవేత్తలు, మేధావులుగా ఇప్పటి నుంచే తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌స్పైర్ మనక్ అవార్డులపై సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రాజెక్టుల ఆన్లైన్ నామినేషన్ల విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మన చుట్టూ ఎందరో బాల మేధావులు ఉంటారని, తాము చూసిన అంశానికి నూతనత్వం జోడిస్తే అది మరింత మెరుగైన అంశంగా రూపొందించవచ్చనే ఆలోచన వారి మస్తిష్కంలో ఉంటుందని చెప్పారు. అలాంటి వారిని ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ 2009–10 నుంచి ఇన్‌స్పైర్ మనక్‌కు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోందని తెలిపారు.

గిరిజనుల ఆత్మీయ సమావేశం


మద్దిల రామకృష్ణను సన్మానిస్తున్న గిరిజన సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సేవా సంఘం, గుడ్లవల్లేరు ఎరుకుల సంఘం వారి ఆధ్వర్యంలో గిరిజనుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఎస్టి కార్పొరేషన్ ట్రైకర్ డైరెక్టర్ మద్దిల రామకష్ణ (ఎంఆర్‌కె) మాట్లాడుతూ రానున్న రోజుల్లో కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తామని, అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. అందరూ అభివద్ధి చెంది వివక్షకు గురికాకుండా సమాజంలో ధైర్యంతో జీవించి మంచి భవిష్యత్తు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ట్రెజరర్ జటావత్ రామారావు, వైస్ ప్రెసిడెంట్ ఛాయా, సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ కావాటి కష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ మురళీకష్ణ , సభా గౌరవ అధ్యక్షులు పెద్దలు దేగల బాబురావు, కుల పెద్ద లు మద్దిల దావీదు, సభనిర్వాహకులు మేడవిజయ్, పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

ప్రజాశక్తి వీరులపాడు : మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మండలంలో జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యతతో మొక్కలు పెంపకం చేయాలనే లక్ష్యంతో ఆగస్టు 14 సోమవారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామం జడ్పీ హైస్కూల్లో, పాఠశాల పూర్వ విద్యార్థుల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పూర్వ విద్యార్థులు మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ గిరిధర్,కంపెనీ హెచ్ఆర్ శ్రీనివాస రాజు, కంపెనీ ప్రతినిధి నాగ భాస్కర్, స్వస్తిక్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు మధు, షేక్ కార్పొరేషన్ సభ్యురాలు షేహనాజ్ బేగం, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు, వార్డు సభ్యులు కానూరు వెంకటేశ్వరరావు, పాఠశాల పూర్వ విద్యార్థులు కానూరు కష్ణప్రియ, బొండు సత్యనారాయణ, అరికట్ల వెంకటేష్, షేక్ నాగుల్ మీరా, జిల్లేపల్లి స్వామి తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వస్తి స్వస్తిక్ ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ గోపాల్ రావు పాల్గొని మాట్లాడుతూ మొక్కలు పెంపకం,దాని ఆవశ్యకత, వాటి రక్షణకు విద్యార్థులుగా తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు జిల్లేపల్లి స్వామీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ లోపం, మానవుడికి శాపం అనే అంశంపై పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలు ఓర్సు ప్రమీలా రాణి, గోపిసెట్టి పావనీ, జీ.లక్ష్మి నరసమ్మ లకు ట్రస్ట్ ద్వారా బహుమతులు అందజేశారు.

రహదారిపై రైతుల నిరసన


రహదారిపై బైఠాయించిన రైతులు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం రామిరెడ్డి పల్లి గ్రామం రహదారిపై బైఠాయించి టిడిపి ఆధ్వర్యంలో సోమవారం రైతులు నిరసన తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ మునేరు ఆయకట్టు ప్రాంతంలో 26,000 వేల ఎకరాలు సాగు భూమి ఉండగా నీళ్ల లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వత్సవాయి మండలం మునేరు పోలంపల్లి డ్యాం వద్ద దగ్గర ఏర్పడిన గండిని పూడ్చి తక్షణమే రైతుకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. పోలంపల్లి డ్యాం వద్ద ఏర్పడిన గండ్ల మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునీర్ ఆయకట్ట గండ్లబడి శిథిలావస్థకు చేరడం వల్ల 20 గ్రామాల్లో 26 వేల ఎకరాల్లో పత్తి ,మిర్చి, మాగాణి పంటలు సాగు చేస్తున్న రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మునేరు ఆయకట్టు రైతులు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, వరి వేసిన రైతుల పొలాలు ఎండిపోతున్నాయని, పొలాలు బీడ్లు పడుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నే కళావతి తెలుగు రైతు నందిగామ మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు, తొర్రగుడిపాడు మాజీ సర్పంచ్ చెరుకూరి సాంబశివరావు గొల్లమూడి టిడిపి, నాయకులుపలువురు రైతులు పాల్గొన్నారు.

సతీష్ శర్మకు అలంకార విభూషణ్ అవార్డు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలంలోని గొళ్ళమూడి గ్రామం శంభులింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు రాజోలు సతీష్ శర్మకు అలంకార విభూషణ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సతీష్ శర్మ సోమవారం సత్కరించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో లలిత కళా సమైక్య రుద్ర వైభవం పీఠం ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర సువర్ణ కంకణ సంబరాల్లో, పలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించిన రాజేష్ శర్మకు, లలిత కళా సమైక్య ప్రతినిధులు పూడూరి శ్రీనివాసరావు, మహేంద్రవాడ వెంకటేశ్వరరావులు అలంకార విభూషణ్ అవార్డు ప్రశ్నించాపత్రం మెమొంటోను అందజేశారు. గ్రామస్తులు రాజేష్ శర్మను ఘనంగా సత్కరించారు.

సూది మందు వికటించి యువకుడు మృతి


మృతిచెందిన శ్రీకాంత్

ప్రజాశక్తి-గంపలగూడెం : సూది మందు ఇస్తే వ్యక్తి మృతిచెందినట్లు సోమవారం పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాల ప్రకారం... మండలంలోని పెనుగొలను గ్రామానికి చెందిన మోటపోతుల శ్రీకాంత్ (21) ఈనెల 13వ తేదీ శనివారం ఛాతిలో నొప్పి అంటూ, స్థానికంగా ఉన్న ఆర్ఎంపి వైద్యుడు పసుపులేటి శ్రీనివాసును సంప్రదించారు. సూది మంది ఇచ్చారని అనంతరం మెరుగైన వైద్యానికి మధిర తీసుకువెళ్లగా, శ్రీకాంత్ మతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. ఈ విషయమై ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


కంచికచర్లలో అనధికార లే అవుట్‌ను పరిశీలిస్తున్న రెవిన్యూ అధికారులు....

ప్రజాశక్తి వార్తకు స్పందన
అనధికార లేఅవుట్లు వేస్తే చర్యలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎలాంటి అనుమతులు లేకుండా లే అవుట్‌లు వేస్తే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. కంచికచర్లలో జాతీయ రహదారి పక్కన అనుమతులు లేకుండా వేస్తున్న లే అవుట్‌లపై సోమవారం ప్రజాశక్తి జిల్లా ఎడిషన్‌లో **నిబంధనలకు తూట్లు** పేరుతో కథనం వెలువడింది. దీనికి రెవిన్యూ అధికారులు స్పందించారు. స్థానిక తహశీల్దార్ పి.శంకర బాబు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగులు మీరా, విఆర్ఒ శిరీష అనధికార లేఅవుట్‌లను పరిశీలించారు. జాతీయ రహదారి పక్కన అనధికార లే అవుట్ లో జరుగుతున్న పనులు నిలిపి వేయించారు. అనుచరులు లేకుండా లే అవుట్ వేస్తే ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.

కళాశాలలో వెల్‌కమ్ పార్టీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల విద్యార్థులు లక్ష్మీపురం మను గార్డెన్లో సోమవారం నిర్వహించిన వెల్కమ్ పార్టీ వేడుకలు సందడి సందడిగా జరిగాయి. వేడుకలను ప్రారంభించిన ప్రిన్సిపల్ కె.శేషగిరరావు సహజంగా మాట్లాడుతూ ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానమని తెలిపారు. ప్రతి విద్యార్థి కషి, పట్టుదలతో చదివి ఉన్నతవంతులుగా ఎదగాలని అయన వివరించారు. ప్రపంచమంతా నూతన టెక్నాలజీతో దూసుకుపోతుందని కళాశాల కరస్పాండెంట్ వి. నాగేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కతి కార్యక్రమాలు సూపర్‌ను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు టి.సూరిబాబు, డి.హనుమంతరావు, కె.నరసింహారావు అధ్యాపకులు పాల్గొన్నారు.

రిక్షా స్టాండ్ తొలగించొద్దని విఎంసి కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్‌లోని కేబీఎన్ కాలేజ్ బయట ప్రభుత్వ స్థలంలో గత 50 ఏళు గా ఉంటున్న రిక్షా స్టాండ్‌ని తొలగించరాదని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రిక్షా కార్మికులు కొండపై భాగంలో నివాసం ఉంటారని, వారి బ్రతుకు తెరువైన రిక్షాలను నిలుపుదల చేసుకునేందుకు గత 50 ఏళ్లుగా ఈ ఖాళీ స్థలాన్నే ఉపయోగించుకుంటున్నారని, ఈ స్థలం తప్ప వేరే అవకాశం వీరికి లేదని, ఇప్పుడు కాలేజ్ యాజమాన్యం గ్రీనరీ కోసం రిక్షా స్టాండ్‌ను తొలగించటాన్ని నిలువరించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, సిఐటియు నగర నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరావు కుమారుడు జాస్తి కుశ్వంత్ సాయి పుట్టినరోజు సందర్భంగా స్థానిక మోడల్ పాఠశాల, ప్రత్యేక అవసరాలు గల భవిత సెంటర్లోని పిల్లలకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎస్.వి.ఎన్.నివతరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని యల్‌బిఆర్‌సిఇ కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

ప్రతి గ్రామానికీ మంచినీరు : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలోని ప్రతీ గ్రామానికి మంచినీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమావేశమై గ్రామాల్లో తాగునీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 550 గ్రామాల్లోని 1,263 ఆవాసాలకు 19 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు, 901 రక్షిత మంచినీటి స్కీమ్స్, 1,463 చేతిపంపుల విధానం ద్వారా గ్రామ పంచాయతీలకు మంచినీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శిస్తూ పైపులైన్ల ద్వారా నీటి కలుషితం కాకుండా పరిశీలించాలని, నిత్యం క్లోరినేషన్ జరగాలని ఆదేశించారు. మచిలీపట్నం, గుడివాడ, గన్నవరంలలో గల వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌లలో తరచుగా మంచినీటి పరీక్షలు చేయాలని, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పనులపై పూర్తి పర్యవేక్షణ కోసం త్వరలో మొబైల్ అప్లికేషన్ ను రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జల జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికి నీటి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు మొదటి దశలో రూ.159 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు 618 పనులకు గాను 206 పనులు పూర్తికాగా, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. రెండవ దశలో 1,017 పనులను చేపట్టేందుకుగాను రూ.544 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆయా పనులు టెండర్ దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. 2024 డిసెంబర్ నాటికి జల జీవన్ మిషన్ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీలలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా శాశ్వత, తాత్కాలిక పద్ధతిలో నీటి సరఫరా జరగాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణరాజు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు ప్రధమ ప్రాధాన్యత : ఎస్పి


ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

స్పందనలో అర్జీలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి బాధితులకు అండగా ఉండాలని, ఫిర్యాదులపై త్వరితగతిన పరిష్కారం చూపించాలని జిల్లా ఎస్పీ పి. జాషువా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పందన ఫిర్యాదులను స్వయంగా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు సమస్యలు సమగ్ర విచారణ, కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సమస్య ఉందని చింతించ వద్దని ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే చట్టపరిధిలో న్యాయమందిస్తామని ఎస్పీ బాధితులకు భరోసా కల్పించారు.

మణిపూర్ ఘటనను ఖండిస్తూ వినతి

ప్రజాశక్తి-గన్నవరం

మణిపూర్‌లో క్రైస్తవుల పై జరిగిన దాడులను ఖండిస్తూ దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కృష్ణాజిల్లా సభ్యులు డిప్యూటీ తాసిల్దార్ కంది వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం మొత్తం తలదించుకునే విధంగా మణిపూర్‌లోని ఆదివాసి మహిళలపై లైంగిక అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని, ఆదివాసి తెగలపై దాడులు పరస్పరం కొనసాగుతున్నాయని వాటిని అదుపు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యండమూరి ఉమామహేశ్వరి, యండమూరి రమాదేవి, ఇంటి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.


బాపులపాడులో...


చల్లపల్లిలో...

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-చల్లపల్లి: కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఆజాదీ కా అమత్ మహెూత్సవాల్లో భాగంగా చల్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండీ ప్రధాన సెంటర్ వరకు జాతీయ పతకాలు చేతబూని ర్యాలీ చేశారు. ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పీవీ.మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్ పెక్టర్ సుధాకర్, ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం:** బాపులపాడు మండలం వేలేరు జవహర్ నవోదయ విద్యాలయంకి చెందిన విద్యార్థులు తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులు వేలేరు నవోదయ విద్యాలయం నుంచి సీతారామపురం సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ భేదాలకన్నా జాతీయ భావనే అత్యుత్తమని నవోదయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకున్నప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలను చేరుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉపాధ్యాయులు విపి.యదునందన, నటరాజు, యాదవ్, వందనరాణీ, సురేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది ర్యాలీగా హుస్సేన్ పాలెం, చిట్టిపాలెం, బైరాగిపాలెం ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హాస్టల్ మేనేజర్లు బీరం రామ్ రెడ్డి, పీతల సత్యవతి, ప్రెసిడెంట్ బిఎస్ కిరణ్‌పాల్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చల్లపల్లి: మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో గుడారాల్లో జీవించే నిరుపేద ఎస్టీలు పది కుటుంబాలకు నవరత్నాలు - పేదలందరికి ఇళ్ళు పథకం ద్వారా పది పక్కా గహాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలి బుద్ధప్రసాద్, ఆయన అనుచరులు మళ్లీ దుష్ప్రచారం చేస్తే బుద్ధప్రసాద్ నిర్లక్ష్యంతో నియోజకవర్గానికి జరిగిన నష్టం వివరాలతో కరపత్రం వేయించి ఆరు మండలాల్లో ఇంటింటికి పంచుతానని ప్రకటించారు. కష్ణాడెల్టా ఆధునీకరణకు ప్రభుత్వం రూ.165 కోట్లు ఇస్తే ఔట్ ఫాల్ స్లూయిజ్‌లు నిర్మించకుండా కమీషన్లు దండుకున్నారన్నారు. కష్ణా గుంటూరు జిల్లాల రైతు విభాగం



జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ నిరుపేద ఎస్టీలకు శాసనసభ్యులు కషితో పక్కా గహాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ నాయకులు కొందరు శంకుస్థాపనకు, గహ ప్రవేశాలకు తేడా తెలియకుండా విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు.

ఐజిఎంసి స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లను అధికారులతో కలిసి నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం పరిశీలించారు. స్టేడియం చుట్టూ పారిశుధ్య నిర్వహణ, సైడ్ డ్రెయిన్స్‌లో మురుగునీటి పారుదల పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు.సి.డి శకుంతల, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, ఎగ్గిక్యుటివ్ ఇంజనీర్లు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, చంద్రశేఖర్, శ్రీనివాసు, ఏ.డి.హెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

నగరంలోని స్వరాజ్ మైదానంలో నిర్మాణం జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం స్మతి వనం పనులను కమిషనర్ పరిశీలించారు. కారిడార్ పనులలో నూతన మోడల్ టైల్స్‌లను పరిశీలించి, టైల్స్‌ను ఆకర్షిణీయంగా కనిపించే విధంగా వేయాలని సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. విగ్రహ నిర్మాణంలో అత్యంత కీలకమైన అంబేద్కర్ చూపుడువేలుకు సంబంధించి పనులు జరుగుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ కె.అనిల్ కుమార్, మేనేజర్ కె.కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కబేళాకు సెలవు

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని కబేళాతో పాటు ఇతర ప్రాంతాల్లో జంతువులను వధించరాదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసూ మంగళవారం విద్యాధరపురంలోని కబేళాకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. సోమవారం రాత్రి నుండి కబేళాలో ఎటువంటి జంతువులను వధించడానికి అనుమతి లేదన్నారు. నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల మార్కెట్లు కూడా తెరవడానికి అనుమతి లేదన్నారు.

స్పందనకు 19 అర్జీలు

ప్రజాసమస్యలు పునరావృతం కాకుండా వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం మేయర్ అధ్యక్షతన జరిగింది. వివిధ సమస్యలపై వచ్చిన 19 ఫిర్యాదులను మేయర్, కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి, సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గిరిజనుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఎపి గిరిజన సంక్షేమ సేవా సంఘం మరియు గుడ్లవల్లేరు ఎరుకుల సంఘం వారి ఆధ్వర్యంలో గిరిజనుల ఆత్మీయ సమావేశం గుడ్లవల్లేరులో ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఎపి గిరిజన సంక్షేమ సేవా సంఘం అడిషనల్ జనరల్ సెక్రెటరీ మద్దిల రామకృష్ణ మాట్లాడుతూ గుడ్లవల్లేరులో 200 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని వీరంతా కూడా అనేక సంవత్సరాలుగా అభివద్ధికి దూరమై జీవిస్తున్నారని, కాబట్టి ఇకపై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అందరికీ అందేలా కషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ ద్వారా ఎస్‌టిల అభివృద్ధికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ట్రెజరర్ జటావత్ రామారావు, వైస్ ప్రెసిడెంట్ ఛాయా, ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ కావాటి కృష్ణ, జనరల్ సెక్రెటరీ మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షులు డేగల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

భూమి ఇప్పించాలని స్పందనలో వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి: జమిందార్ మిగుల భూములలో ప్రభుత్వం పంపిణీ చేసిన 20 సెంట్లు భూమిని కబ్జాదారుల కోరల నుండి విడిపించి మాకు స్వాధీన పరచాలని భూ యజమాని కుమారుడు శీలం సురేంద్రబాబు మచిలీపట్నం స్పందనలో కలెక్టర్ రాజబాబుకు విన్నవించారు. చల్లపల్లి మండలం పాగోలుకు చెందిన 450 /14 సర్వే నంబర్లు 2012 వ సంవత్సరంలో పాగోలు చెందిన శీలం సుగుణకు ప్రభుత్వం 20 సెంట్లు భూమిని పంపిణీ చేశారు. శీలం సుగుణ దంపతులు ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతూ పిల్లల పోషణ బాగోగులు చూసేందు చల్లపల్లి పడమర వీధికి చెందిన గూడవల్లి కోటేశ్వరమ్మ కు కు బాధ్యత అప్పచెప్పగా సుగుణమ్మ దంపతులు మరణానంతరం తిరిగి పిల్లలకు పలుము అప్పచెప్పకుండా కబ్జా చేసినట్లు బాధితుడు వివరించారు. ఆ భూమిపై కోటేశ్వరమ్మ కు ఎలాంటి అధికారం లేదని అవనిగడ్డ కోర్టు తీర్పు చెప్పిన మోపిదేవి మండలం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ శ్రీనివాససరావు ను అడ్డం పెట్టుకొని మా భూమి కాజేసేందుకు ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. చల్లపల్లి మండల రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందించడంలేదని విచారం వ్యక్తం చేశారు.

27 పథకాలను పునరుద్ధరించాలి : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ కులాల అభివద్ధిని కాలరాస్తు వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను వెంటనే పునర్దించాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో దళిత కులాలను అభివద్ధి పథంలో నడిపించడం కోసం ప్రత్యేకంగా వారికోసం 27 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని కానీ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ ఒక్క ఎస్సీకి పథకాలు అందజేయకుండా వాటిని రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బురక బాలాజీ, కష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు గుంటూరు వెంకటరత్నం, జిల్లా అధికార ప్రతినిధి కలపాల కిషోర్, మచిలీపట్నం టౌన్ అధ్యక్షురాలు దేవరపల్లి అనిత పాల్గొన్నారు.

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): స్పందన అర్జీల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డి లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సాను కూలంగా పరిష్కరించాలన్నారు.

టిడిపి 'మహాశక్తి'

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రంలో అడబిడ్డల భవిష్యత్తుకు గ్యారెంటీ కోసం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలో "మహాశక్తి" పథకాలపై తెలుగు మహిళ, ప్రజల్లో అవగాహన కలిగించడానికి 'మహాశక్తి చైతన్య రథయాత్ర' కార్యక్రమం సోమవారం ఉంగుటూరు మండలం, పేదఅవుటపల్లి లో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మిని మెనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన "మహాశక్తి" హామీలను వివరించారు. ఈ కార్యక్రమంలో పే గ్రామ టీడీపీ అధ్యక్షులు మున్న రామకృష్ణ, ఉంగుటూరు ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కొండేటి ఏడుకొండలు, మేడేపల్లి రమా, మండవ రమ్యకృష్ణ పాల్గొన్నారు.

సామినేని నేతృత్వంలో పూడికతీత పనులు



పనులు పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ ప్రజలను ఎన్నాళ్ళ నుంచో వేధిస్తున్న వేపలవాగు, ఎర్రకాలువ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను చిత్తశుద్ధితో పని చేస్తూ ఆక్రమణలకు గురై వేపలవాగు, ఎర్రకాలువ పూడుకుపోవడంతో వాటి ప్రక్షాళనకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నడుంబిగించిన సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం ఉదయభాను జగ్గయ్యపేట శివార్లలో నుంచి వస్తున్న ఎర్రకాలువ, వేపలవాగు పూడికతీత పనులను ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పరిశీలించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ ఇదివరకు వేపలవాగు, ఎర్రకాలువ ద్వారా నీరు జగ్గయ్యపేట చెరువులోకి వచ్చేవని, అవి ఆక్రమణలకు గురై కుచించుకుపోవడంతో వరదలు వచ్చినప్పుడల్లా పట్టణంలోని కొన్ని కాలనీల్లోకి నీరు వచ్చి ముప్పుగా మారిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. నీటిపారుదల అధికారులు, రైతులతో మాట్లాడి సుమారు ఐదు కిలోమీటర్ల వరకు పూడికతీత చేయించినట్లు చెప్పారు. అలాగే షేర్ మహమ్మద్ పేట చెరువు నుంచి జగ్గయ్యపేట చెరువుకు వచ్చే ఎర్రకాలువకు కూడా పూర్తిగా మరమ్మతులు చేపట్టినట్లు ఉదయభాను తెలిపారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరూ హర్‌గర్ తిరంగా అని నినాదం చేసి ర్యాలీలు నిర్వహించారు. సోమవారం నందిగామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు, కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. బండారు కేదార్నాథ్ శర్మ. చిరుమామిళ్ల శ్రీనివాసు. కటుకూరి సుందర్రావు. కొమరగిరి వాచెస్ పతి, చలమల కష్ణ. తులసి కష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్. నరసింహారావు. మునగంటి కామేశ్వరరావు. చిట్టెం వెంకటనారాయణ. బాదర్ల ఆంజనేయులు. చింతోటి రవి. వీసం రాఘవ. మహేష్. పూజారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కార్మికులను తీసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ మున్సిపాలిటీలో పెరిగిన వార్డులు, జనాభా రిత్యా ఇప్పు డున్న కార్మికుల కన్నా అదనం గా కార్మికులను తీసుకోవాలని మున్సి పల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐ టియు) ఆధ్వర్యం లో సోమవారం మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం కొత్త కార్మికులను తీసుకోమని చెప్తుందని, కరోనా టైంలో పనిచేసి ఖాళీగా ఉన్న కార్మికులను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారిని కొత్త కార్మికులుగా పనిలోకి తీసుకోవాలని మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోసిఐటియు నాయకులు రామారావు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతను కాపాడుకుందాం

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : దేశాన్ని మతోన్మాదం నుంచి కార్పొరేట్ల దోపిడీ నుంచి కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. సోమవారం డివై ఎఫ్ఐ సెంట్రల్ నియోజక వర్గ కమిటీ ఆధ్వర్యంలో కష్ణా హోటల్ సెంటర్లో 77 జాతీయ జెండాలతో వివిధ కళా రూపాలతో ర్యాలీ నిర్వహిం చారు. స్వాతంత్ర సమరయోధులు వేషాధారణలో చిన్నపిల్లలు అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ జై భారత మాతకి అంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో దాదాపు 500 నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ సెంట్రల్ నియోజకవర్గ కమిటీ కార్యదర్శి యస్.కె.నిజముద్దిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, జిల్లా అధ్యక్షుడు పి.కష్ణ మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల పూర్తి అవుతున్న ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శివ, రసూల్, యన్. దుర్గ ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో విద్యార్థులు, డివైఎఫ్ఐ నాయకులు

"స్వాతంత్ర్యం"

గొప్ప స్వరం ఉన్న వ్యక్తి ఇలా అన్నాడు ;
మనకు స్వాతంత్ర్యం వచ్చింది..!
మధురమైన స్వరంతో పక్షుల సమూహం ఇలాచెప్పింది;
మేము స్వేచ్ఛగా ఉన్నాం..!!
స్వతంత్ర భూమిని చూసి అందరూ ఆనందంతో
నిండిపోయారు ;
వర్షంతో మట్టివాసన
అది అందరికీ ఆనందాన్ని ఇచ్చింది;
సూర్యుడు కుంకుమపువ్వుడయ్యాడు
ఆకాశం నీలం & తెలుపు రంగులో ఉంది
పర్వతాలు పచ్చటి గడ్డితో నిండి ఉన్నాయి
250 ఏళ్ల బానిసత్వం మొద్దుబారిన రంగులతో
స్వాతంత్ర్యానంతరం రంగులమయం అయింది
స్వాతంత్ర్యానంతరం ప్రజలు చెప్పకున్నది ఒక్కటే..
{"ఇది స్వేచ్ఛ"}

- అవినాష్ యలమంచిలి

ఎక్కడ వుంది స్వాతంత్ర్యం ?

గాంధీ తెచ్చిన
స్వాతంత్ర్యం
కనబడ లేదురా...
గాడ్సే కన్న
కలలేమో కను ఎదురయ్యేరా
హిందూ ముస్లీం
భాయ్ భాయ్
అన్నది
గాంధీ తాతరా
హింసకు గురై
మరణం పొందితే
ఇది గాడ్సే పాలనరా
మతాల మధ్య
కలతలు రేపే పాలనలో
మానవత్వం
మంట కలిసి పోయెనులే
గర్భం ధరించిన
స్త్రీలను చూసినా
వదలరులే
మత ద్వేషం
పాలన చేసే కాలంలో
మానవులు
మృగాలకన్నా
హీనులై పోయెనులే
ఎక్కడ వుంది
ఎక్కడ వుంది స్వాతంత్ర్యం
ఏమై పోయెను
ఏమైపోయెను స్వాతంత్ర్యం...

- గాంధీ దేశం సోషల్ వెల్‌ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్

కార్మికుల పొట్టకొట్టి కాంట్రాక్టర్లకు లాభాలు ...

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు సంఘీభావంగా సిఐటియు రౌండ్ టేబుల్ సమావేశం



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్‌లో పనుల నుండి తొలగించబడి పోరాటం చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మద్దతుగా సిఐటియు విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిఐటియు పశ్చిమ నగర కార్యదర్శి ఇ.వి.నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు అనుబంధ సంఘాలైన ముఠా, ఆటో, పెన్షనర్స్, శ్రామిక మహిళ, బిల్డింగ్ తదితర యూనియన్ల నుండి నాయకులు హాజరై రైల్వే కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కే.దుర్గారావు, జిల్లా కార్యదర్శి ఏ. కమల పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మోడీ రైల్వేలో మార్చినా నిబంధనల వల్ల కార్మికుల పొట్టలు కొట్టి, కాంట్రాక్టర్లు విపరీతమైన లాభాలు పొందుతున్నారని, కార్మికులు మాత్రం పనులు కోల్పోయి పస్తులు ఉంటున్నారని చెప్పారు. 210 మంది పనిచేసే విజయవాడ రైల్వే స్టేషన్లో పద్మావతి, రక్షక్ కాంట్రాక్ట్ సంస్థలు ప్రస్తుతం 90 మందితో మాత్రమే పని చేయిస్తూ స్టేషన్‌ని మురికి కూపంగా మార్చినా రైల్వే అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. 15న ఉదయం మస్టర్ పాయింట్ వద్ద వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, ఈనెల 18న సిఐటియు ధర్నా నిర్వహిస్తుందని, అనంతరం 21వ తేదీన డిఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నాకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు రాజు, చౌదరి, ప్రభుదాసు, రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పోటీలు



పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి -తిరువూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన, వ్యాసరచన, డ్యాన్స్ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం తిరువూరు విజ్ఞాన కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమం లక్ష్యాలు అనే అంశంపై సీనియర్లకు, స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పాత్ర అనే అంశంపై జూనియర్లకు వ్యాసరచన పోటీ నిర్వహించగా తిరువూరులోని వివిధ పాఠశాలల నుండి 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం బొసుబొమ్మ సెంటర్లోని ఎస్‌బిఐ ఎటిఎం ప్రాంతంలో నిర్వహించిన డాన్స్ పోటీల్లో చిన్నారులు సైతం పాల్గొని కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విజేతలకు బహుమతులందజేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు, ప్రజాసంఘాల నాయకులు మేకల నాగేంద్రప్రసాద్, బి.వెంకటేశ్వరరావు, సాంబారు వెంకటేశ్వర్లు, ఆకుల రవి, పాకాల రామకష్ణ, కూరపాటి వెంకటరత్నం, దమ్మా లపాటి శివరామకష్ణ, చెరుకు మోహన్ కష్ణ, పంతంగి తులసిరాణి ఎం.నాగమణి ఎం.మరియమ్మ, షేక్ ఉమర్ బి తదితరులు పాల్గొన్నారు.

అమ్రిత సాయిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చెన్నై కు చెందిన కన్సల్టెంట్ గ్లోబల్ సొల్యూషన్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కె.రామ్మోహన రావు తెలిపారు. సోమవారం కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బిటెక్ మరియుఎంసిఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో ఒకరిని కంపెనీ తరుపున సాఫ్ట్ వేర్ అనలిస్ట్ గా 12 లక్షల వార్షిక వేతనం తో మరియు 5 గురు ని బిజినెస్ ప్రాసెస్ అనలిస్ట్ లు గా 8.5 లక్షల వార్షిక వేతనం ఎంపిక చేసి వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు.

సిద్ధార్థ ప్రాఠశాలలో వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అజరామరమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల సంరంభం అని అర్థాన్ని ఇచ్చే ఆజాదీ కా అమత్ మహెూత్సవ్' స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మొగల్ రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల వేషధారణలో పాఠశాల చిన్నారులు ఆకట్టుకున్నారు. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిన ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం , జలియన్ వాలాబాగ్ ఉదంతం, ఆంగ్లేయుల సహాయ నిరాకరణ ఉద్యమం , దండి ఉప్పు సత్యాగ్రహ పోరాటం మొదలగు వాటిని నత్య రూపంలో విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు ఒక్కొక్కటిగా వారం రోజులపాటు ప్రార్థన సమావేశంలో ప్రదర్శించారు.

క్విజ్‌పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-విజయవాడ: భారత దేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ రామ్మోహన గ్రంథాలయం వారు వివిధ పాఠశాలల్లో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి ఫైనల్ క్విజ్ పోటీలను మంగళవారం నిర్వహించారు. మొత్తం 8 టీంలు ఈ పోటీలో పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి శారద రామకష్ణ విద్యాలయం, ద్వితీయ బహుమతి శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. గ్రంథాలయంలో మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందచేశారు.



ట్రై సైకిల్‌ను పంపిణీ చేసిన వెలంపల్లి, చంద్రశేఖర్

ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలో ఉన్న ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, వెలంపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు (ఆగష్టు 15) సందర్భంగా ఎ.పి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ తనుబుద్ధి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విభిన్న ప్రతిభావంతునికి ట్రై సైకిల్, పేద మహిళకు తోపుడు బండి ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ రుహుల్లా, చాంబర్ ఆంఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, 39వ డివి జన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, చిన్నోడు, న్యాయవాది పదిలం రాజశేఖర్ పాల్గొన్నారు.

బాలుడి చికిత్సకు దీవెన ఫౌండేషన్ సహాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ లివర్ మరియు కిడ్నీలో ఇన్ఫెక్షన్కు గురై మణిపాల్ హాస్పిటల్ నందు కోటేశ్వరరావు (15) అనే బాలుడు చికిత్స పొందుతున్నాడు. బాలుడు తండ్రి పెనుగంచిప్రోలు నందు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఆసుపత్రికి ఖర్చు చేసే స్తోమత లేక సహాయం కోసం దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో సోమవారం దీవెన ఫౌండేషన్, విజయవాడ సిటీ పోలీస్ వారు బాబు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని గ్రూప్ సభ్యులు, వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ ఖలీమ్ భాయ్, సింగ్‌నగర్ కానిస్టేబుల్ సురేష్ హాస్పిటల్‌కి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. పేదవారికి ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్న దీవెన ఫౌండేషన్‌కు బాబు తండ్రి కతజ్ఞతలు తెలిపారు.

ప్రసాదాల కౌంటర్ పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రి కనకదుర్గ నగర్‌లోని భక్తుల నడక మార్గంలోని పలు ప్రదేశాలను మరియు శానిటేషన్, ప్రసాదాల కౌంటర్‌ను ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎల్.రమాదేవితో కలిసి చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. అనంతరం మహా మండపంలోని దర్శనం కౌంటర్లు, టోల్ ఫ్రీ, వీల్ చైర్ సదుపాయం తదితరములు పరిశీ లించి, సిబ్బంది నుంచి వివరాలు తెలుసు కొన్నారు.

ఆట్టుకున్న ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రామవరప్పాడులోని బ్యాంకు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ బ్యాంకు వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా పలు ఘట్టాలను వినియోగ దారులను తెలియ చేసేందుకుగాను ఏర్పాటుచేసిన ప్రదర్శనను బ్యాంకు విజయవాడ జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.ఆర్. సుబ్రహ్మణ్యం, ఎజిఎం బిశ్వనాథ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు కార్యకలాపాలను నిర్వహించడంతో పాటు వినియోగదారులకు పలు సేవలను అందించాలనే ఉద్దేశ:తో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు చావా బేబి సరోజిని బ్యాంకు సిబ్బంది ఘనంగా సత్కరించారు.

మోడీ పాలనలో రాజ్యాంగంపై దాడి

• మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు •ఉయ్యూరులో ఆట..పాట..మాట

ప్రజాశక్తి-ఉయ్యూరు : మోడీ పాలనలో దేశ రాజ్యాంగం మీదనే పెద్ద ఎత్తున దాడి జరుగుతోందని, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా హక్కులను పరిరక్షించు కోవాలని మాజీ మంత్రి, అఖిలభారత నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. మోడీ హటావో దేశ్ కో బచావో అనే నినాదంతో ఉయ్యూరు లోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం ఆవరణలో సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటా..పాట మాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికర్తలైన శ్రమ జీవులపై పాలకులు బహుముఖ దాడి చేస్తూ, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కుబేరులకు ప్రజల ఉమ్మడి ఆస్తులను కట్టబెడుతున్నారని తెలిపారు. రాజ్యాంగ ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక అసమానతలను తగ్గించకపోగా, మరింతగా పెంచారని ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తున్నదన్నారు. స్వాతంత్ర్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ప్రజలందరూ ఐక్యం కావాలని మతోన్మాద బిజెపిని రాబోయే ఎలక్షన్లలో గద్దె దింపాలని ఆయన పిలుపు నిచ్చారు. జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు కే శివ నాగేంద్రం అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాలతో పాటు రాష్ట్ర కార్యదర్శులు ఎం హరిబాబు, ఎస్ అనిల్ కుమార్, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి వీరమాచనేని జ్యోతి, ప్రశాంతి, సిఐటియు మండల కార్యదర్శి సబ్జా బాలగంగాధర్, నాట్యమండలి బాధ్యులు కే కొండబాబు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు. ఆటపాట లో భాగంగా జానపద కూచిపూడి రంగస్థలం కళారూపాలను ప్రదర్శించారు.



మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, పక్కన హరిబాబు



16న పాదయాత్రను విజయవంతం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-కోడూరు : దివిసీమ దిగువ ప్రాంత ప్రజల పరిరక్షణ కోసం మాజీ ఉపసపతి మండలి బుద్ధ ప్రసాద్ ఈనెల 16వ తేదీన చేపట్టిన పాదయాత్రను విజయ వంతం చేయాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ కోరారు. సోమవారం కోడూరు మండల టిడిపి నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్కర పరిస్థితుల్లో తీర ప్రాంత గ్రామ ప్రజల పరిస్థితి ప్రశ్నర్థకంగా మారిందని, కరకట్ట పటిష్ట పరచాలని కోరుతూ ఈనెల 16న ఉదయం 8 గంటలకు పాలకాయ తిప్ప గ్రామం నుంచి సముద్రపు కరకట్ట వెంబడి బసవవానిపాలెం వరకు మాజీ ఉపసభాపతి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు అవనిగడ్డ మాజీ జడ్పిటిసి సభ్యులు, బండే శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

సామాజిక సేవతోనే సంతృప్తి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రముఖ న్యాయవాది బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకయ్య జన్మదిన వేడుకలను సోమవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.గౌసాని ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి వెంకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ సమాజంలో పేదలకు సేవ చేయాలన్నారు. వెంకయ్య మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను అభిమానుల సమక్షంలో జరుపుకోవడం సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతా అందించడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. ఈకార్యక్రమంలో అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ రఫీ,ఎండి.అగ్గర్ లాల్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మడుపల్లి బాలకష్ణ, వైసీపీ నిడమర్తి నాగేశ్వరరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఆర్యవైశ్య అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ (ఆవోపా) వారి ఆధ్వర్యంలో ఇద్దరు ఎన్.ఐ.టి విద్యార్థు లకు ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చాగంటిపాడు గ్రామానికి చెందిన కోవూరు దేవి వెంకట కష్ణ లక్ష్మీ ప్రసన్న మరియు కోవూరు సాయి వెంకట రాధాకష్ణమూర్తి ఎన్.ఐ.టి. చదువుతున్నారు. వీరి చదువుల నిమిత్తం ఆర్థిక సాయం గా వీరి తండ్రి కొవ్వూరి విటల్ కు ఆవోపా యూనిట్ వారు తోట్లవల్లూరులో సోమవారం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ప్రోత్సాహక నగదు సహాయం ప్రతి సంవత్సరం రాష్ట్ర అధ్యక్షులు తాడిపర్తి రాంబాబు ద్వారా విద్యా నిధి పథకం ద్వారా అందిస్తున్నామని అందులో భాగంగానే చాగంటిపాడు విద్యార్థులకు అందజేసినమని తెలిపారు. యూనిట్ సభ్యులు వెంట్రప్రగడ వీరాంజనేయులు, నేరెళ్ల తేజ సాయి వెంకట్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు తమ్మన ఉమామహేశ్వరరావు, కొత్త శేష శ్రీనివాసరావు, తాడికొండ సుధాకర్, తమ్మన సుబ్బారావు, తాడికొండ కష్ణకుమార్ తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.



వేల్పూరులో 'గడపగడపకూ మన ప్రభుత్వం'



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుం టుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని వేల్పూరు గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొని కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, అమ్మ ఒడి, జగనన్న కాలనీల ఏర్పాటు తదితర పథకాలతో ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. వేల్పూరు గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివద్ధి అధికారి విఠల్ పాల్, హౌసింగ్ ఏఈ భవానిప్రసాద్, వైయస్సార్ పార్టీ నాయకులు, వేల్పూరు మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసుబాబు, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, వైయస్సార్ పార్టీ మండల నాయకులు పాతూరి చంద్రపాల్, శొంటి వెంకటేశ్వరరావు, బొల్లా సాంబశివరావు, ఏనుగు మస్తాన్‌రావు, కంబపు రాంబాబు, కనుమూరు వెంకటేశ్వరరావు, గొరిగిపూడి బుజ్జి, మారపాక మహేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, సునీత, మల్లేశ్వరి, సీత, మండల విద్యాశాఖ అధికారి ఎస్ శ్రీనివాస్, ఎస్ఐ సత్యనారాయణ , కార్యదర్శి మండవ వెంకట విద్యాధర్ పాల్గొన్నారు.

వర్ష బాధిత రైతులను ఆదుకోవాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : గత నెల జులైలో కురిసిన భారీ వర్షాలకు కష్ణా జిల్లాలో నష్ట పోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్, రైతు,కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు,కౌలు రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు లు మాట్లాడుతూ గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు నీట మునిగి దెబ్బతిన్న వరి పొలాలకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు మాత్రమే ఇస్తున్నారని ,ఈ సార్వా సీజన్లో ఎక్కువ శాతం రైతులు, కౌలు రైతులు రెండుసార్లు ఎద రూపంలో, నాట్లు నాట్లు వేసుకున్నామని, మరలా భారీ వర్షాలకు ముంపుకు గురై పంటలు దెబ్బ తిన్నాయన్నారు. ఇప్పటివరకు ఒక ఎకరానికి సుమారు పది నుండి, 12 వేల వరకు ఖర్చు రైతులు ఖర్చు పెట్టుకున్నారని కావున ప్రభుత్వం ఎన్యుమిరేషన్ చేసి విత్తనాలతో పాటు,ఆ ఖర్చులను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు . అలాగే 2022 సార్వా సీజన్ తాలూకు రవాణా ఖర్చులు ఇప్పటివరకు ఇవ్వలేదని.హమాలీ ఖర్చులు మాత్రం ఇచ్చారన్నారు .సంబంధిత రవాణా ఖర్చులు రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. అలాగే గతంలో 2020 ఏప్రిల్‌లో కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వానకు బంటుమిల్లి, కత్తివెన్ను మండలాలలో దాదాపు4,524 మంది రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఈరోజు వరకు రైతులకు ఇవ్వలేదన్నారు. అధికారులు ఆ మొత్తం సి ఎఫ్ ఎం ఎస్ లో ఉందని గత రెండు సంవత్సరాల నుండి చెబుతున్నరన్నారు. అనేక సార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆవుల బసవయ్య, ఈడే రామారావు లు ఉన్నారు.

ఎన్ఎంఆర్ల వేతనం పెంపు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎన్ఎంఆర్‌ల (నామినల్ మస్టర్ రోల్) రోజువారి వేతనం పెంచుతూ జిల్లా వేతన కమిటీ నిర్ణయం తీసుకుంది. జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా వేతన కమిటీ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవన వ్యయ సూచిక ఆధారంగా ఎన్ ఎం ఆర్ ల వేతనం పెంపు చేసినట్లు తెలిపారు జిల్లాలో 2023-24 సంవత్సరానికి ఎన్ఎంఆర్ల వేతనం నైపుణ్యం లేని వారి రోజువారీ వేతనం రు.537 నుండి రు.569లకు, పాక్షిక నైపుణ్యం గల వారి రోజువారీ వేతనం రు.645 నుండి రు.683 లకు, నైపుణ్యం గల వారి రోజువారీ వేతనం రు.752 నుండి రు.797 లకు పెంపు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ ఆశాలత, పంచాయతీరాజ్ ఎస్ ఈ కే విజయ కుమారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రయ్య, ఏపీ ట్రాన్స్కో ఎస్ ఈ వి రాజగోపాల్ నాయుడు, ఆర్ అండ్ బి ఈఈ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాభిమాన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ సీఐడి కార్యాలయంలో హెల్ప్ లైన్ నెంబర్ 1091 ప్రారంభించిన నేపథ్యంలో స్వాభిమాన్ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ హెల్ప్ లైన్ పోస్టరును జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ పి జాషువా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోస్టర్లు జిల్లా పరిధిలో ఉన్న సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్లలో ప్రదర్శించేలా అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ల లింగ వివక్షతను అంతం చేసి, లింగ మార్పిడి వ్యక్తుల భద్రత, గౌరవాన్ని కాపాడటమే ఈ ప్రొటెక్షన్ హెల్ప్ లైన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ట్రాన్స్ జెండర్లపై జరుగుతున్న శారీరక హింస, వివక్షను నిరోధించడం, హక్కుల పరిరక్షణ, నేరాలకు సంబంధించిన కేసులను పర్యవేక్షించడం కొరకు కార్యక్రమాన్ని ప్రారంభిం చామని చెప్పారు. వివక్షకు గురవుతున్న, సమాజపరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ట్రాన్స్ జెండర్లు ప్రొటెక్షన్ హెల్ప్ లైనుకు ఫిర్యాదు చేసి తగిన న్యాయం పొందవచ్చని తెలిపారు.

ఎక్కువ రేట్లకు ఎరువులు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎరువులు ఎంఆర్‌పి కన్నా ఎక్కువ రేట్లకు అమ్మితే చర్యలు తప్పవని చల్లపల్లి మండల వ్యవసాయ అధికారిణి సాయి సింధు డీలర్లను హెచ్చరించారు. మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో 146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. సోమవారం మొవ్వ ఏడిఏ శ్యామల అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసే సమావేశంలో ఎరువుల అమ్మకం నిబంధనలపై ఆదేశాలు జారీ చేశారు. యూరియా మరియు కాంప్లెక్ ఎరువులను ఎం ఆర్ పి కన్న ఎక్కువ రేట్లకు అమ్మితే ఎఫ్ ఎల్ ఓ 1983 చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు డీలర్ల నుండి ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. పంట అవసరం మేరకు రైతులు ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల వ్యాపారస్తులు, పిఏసిఎస్ సీఈవోస్ పాల్గొన్నారు.

టీచర్లకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల బదిలీలు పొందిన దాదాపు 60 వేల మంది టీచర్లు మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి జీతాలు చెల్లించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు కోరారు.. ఈ మేరకు ముఖ్యమంత్రి కి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. సోమవారం స్థానిక బిఆర్ అంబేద్కర్ సదన్‌లో ఆయన మాట్లాడారు. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని కోరారు.

ఆహ్వానితులకు సూచనలు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యే వారికి అధికారులు పలు సూచనలు చేశారు. ఎఎ, ఎ1, ఎ2, బి1, బి2 పాస్ కల్గిన ఆహ్వానితుల సదుపాయం కోసం వారి వాహనాలను ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియానికి వచ్చే మార్గాలు, ప్రవేశించాల్సిన ద్వారాలు,పార్కింగ్ ప్రదేశాలు ఈ క్రింద విధంగా కల్పించడం జరిగింది. ఎఎ పాస్ పాస్ కలిగిన వారు గేట్ నం. 3 (ఫుడ్ కోర్ట్) నుండి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలను పార్కింగ్ చేయాలి.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కష్టపడి పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు అన్నారు. పటమటలంక రామాలయం సెంటర్‌లోని బివిఆర్ భవన్‌లో విశ్వ మానవ సంక్షేమ సంఘం, అమరావతి బాలోత్సవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చదువు ఎవరి సొంతం కాదని, కష్టపడి చదివితే ఎవరైనా వారి వారి రంగాలలో అత్యున్నత స్థానానికి చేరవచ్చని తెలిపారు. అట్టడుగు స్థాయిలో జన్మించినా కష్టపడి దేశంలో అత్యున్నత స్థాయికి చేరిన డాక్టర్ భాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరారు. అమరావతి బాలోత్సవ్ అధ్యక్షులు ఎస్.పి.రామరాజు మాట్లాడుతూ స్వతహాగా శక్తి సామర్థ్యాలు ఉండి ఆర్థికంగా అవకాశాలు లేక చదువులో వెనుకబడుతున్న, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు చేయూత అందించేందుకు ఈట్యూషన్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్వ మానవ సంఘం, అమరావతి బాలోత్సవాలు పేద ప్రజలు నివశించే ప్రాంతాలలో ట్యూషన్ సెంటర్ ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఆంధ్రా బ్యాంక్ ఛీప్ మేనేజర్ దశరధరామయ్య, రిటైర్డ్ సిటివో మీరాసాహెబ్, బాలోత్సవం ఉపాధ్యక్షులు , రిటైర్డ్ ఇఫ్‌కో రీజనల్ మేనేజర్ గిడుగు రవీంద్రనాథ్,యువజన నాయకులు పి.కృష్ణ, స్థానిక పెద్దలు మల్లిఖార్జునరావు, రాజశేఖర్, ట్యూషర్ టీచర్ దేవిక పాల్గొన్నారు.



గవర్నర్ తేనేటి విందుకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ : స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ రాజ్ భవన్‌లో ఏర్పాటు చేస్తున్న తెనేటి విందుకు కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని డిసిపి విశాల్ గున్ని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రాజ్ భవన్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని శాఖల అధికారులతో రాజ్ భవన్‌లో భద్రతా ఏర్పాట్లపై సోమవారం ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఉదయ రాణి, బి.రామకష్ణ, ఎడిసిపిలు సి.హెచ్.లక్ష్మీపతి, డి.ప్రసాద్, ఎసిపిలు పి.సత్తిబాబు, కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్, వాసన్, డా. బి.రవికిరణ్, వెంకట నారాయణ, ఎడిసిపి ఎన్.వి.రామాంజనేయులు, సిఎస్‌టు గవర్నర్ సి.హెచ్.పీటర్, డిఎస్‌పిలు మురళీధర్, విశ్వనాధం, సెంట్రల్ తహశీల్దారు వి.శ్రీను, విద్యుత్ శాఖ అధికారి కె.నాగసాయి , ఆర్ అండ్ బి అధికారి శశాంక్ పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవం వేడుకల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ట్రయిల్ రన్‌ను సోమవారం అడిషనల్ డి.జి. లా అండ్ ఆర్డర్ డాక్టర్ శంక్ బ్రత బాగ్చి, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా పరిశీలించారు. స్టేడియం పరిసర ప్రాంతాలలో కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను డిజికి నగర సిపి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని , అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు.



వెలంపల్లి జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ మంత్రి, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదినం మంగళవారం జరగనున్న సందర్భంగా వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌సి విభాగం అధ్యక్షులు పొలిమెట్ల శరత్ ఆధ్వర్యంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పండ్లు పంపిణీ చేశారు. విజయవాడ పాత ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు సోమవారం ఆమె పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, గవర్నమెంట్ హాస్పటల్ సుపరింటెండెంట్ డాక్టర్ వినయ్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ షేక్ రోషిని, ఏపీ ఎన్జీవో నాయకులు బి.వి.రమణ, వైసిపి ఎస్‌సి విభాగం నగర అధ్యక్షులు బుదాల శీను తదితరులు పాల్గొన్నారు.





ఆకట్టుకునేలా అలంకత శకటాల ప్రదర్శన

సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయకుమార్ రెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా ప్రభుత్వ పథకాల అలంకత శకటాలను వేడుకలలో ప్రదర్శనకు సిద్ధం చేయాలని సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రదర్శించనున్న శకటాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే 77వ రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలపై 13 అలంకత శకటాల ప్రదర్శన ఉంటుందన్నారు. శకటాల పరిశీలనలో సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, టి.కస్తూరి పాల్గొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : డిసిపి అజిత

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలను డిసిపి రూరల్ అజిత వేజెండ్ల ఆదేశించారు. పోలీసు కమిషనర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులపై ఆమె వారితో నేరుగా మాట్లాడారు. దివ్యాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలను ఆదేశించారు. నగదు లావాదేవీలకు సంబంధించి 18, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి 5 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించి 19 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించి 9 ఫిర్యాదులు, ఇంటి అద్దె విషయం సంబంధించి 2, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలు, సంఘటనలకు సంబంధించి 14 ఫిర్యాదులు అందాయి.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిసిపి అజిత

బెజవాడ, బందరు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్‌కె రోజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశమిస్తారు. పోలీసులు గౌరవ వందనం సమర్పిస్తారు. అనంతరం ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ శకటాల ప్రదర్శిన ఏర్పాటు చేశారు. లేడీ యాంప్తిల్ కళాశాల ఆవరణలో పలు శాఖలు శకటాలను తయారు చేసి ప్రదర్శనకు సిద్ధం చేశారు. పోలీస్ పేరెడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు తిలకించేందుకు విజిటర్స్ గ్యాలరీలను సిద్ధం చేశారు. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కేంద్రంతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, విద్యా సంస్థల కార్యాలయాలతోపాటు వాడవాడలా స్వాతంత్రదినోత్సవ వేడుకలకు సిద్ధమయ్యాయి.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు


ముస్తాబైన పోలీస్ పేరేడ్ గ్రౌండ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ సమైక్యత సమగ్రత ప్రతిబింబించే విధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు సూచించారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక పోలీస్ కవాతు మైదానంలో అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. జాతీయ జెండా వందన వేదిక, విఐపి లకు సీటింగ్ ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్దేశించిన సమయంలో కచ్చితంగా ప్రారంభం కావాలన్నారు. ఇందుకోసం మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం ముందుగా తయారుచేసి అనుసరిం చాలని అన్నారు. ఇన్చార్జి మంత్రి, విఐపిలకు ఘనంగా ఆహ్వానం పలకాలని అన్నారు. మార్చ్ ఫాస్ట్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఇన్చార్జి మంత్రివర్యులు పెరేడ్ పరిశీలన ఏర్పాట్లు పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టాల్స్ ఏర్పాటు ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రజానీకం సీటింగ్తో పాటు, అధికారులకు ప్రశంస పత్రాల గ్రహీతలకు కూడా సీటింగ్ ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీ యులను స్మరించుకుంటూ దేశభక్తి పెంపొం దించే విధంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని, ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతని స్తున్న విద్య వైద్య రంగాల్లో జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా వ్యాఖ్యాత వివరించాలని కలెక్టర్ సూచించారు. ఏ ఎస్ పి (అడ్మిన్) ఆర్. శ్రీహరి బాబు, ఏఆర్ఏఎస్పి ఎస్. వి. డి. ప్రసాద్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ. కిషోర్, తాసిల్దారు శ్రీవిద్య, ఎస్బి సి ఐ జేవి. రమణపాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా పోలీసు పరేడ్ గ్రౌండ్

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ జాషువా పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా కష్ణా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ముస్తాబైంది. 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రేపు జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏఆర్ పోలీస్ పెరేడ్ మైదానం సర్వంగ సుందరంగా ముస్తాబయింది. ఈ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి జాషువా ఇతర పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్య అతిథులకు అతిథులకు, వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ వేడుకలను కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహిస్తామన్నారు.

జిల్లాలో 56 మంది పోలీసులకు ప్రశంసాపత్రాలు

స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కృష్ణా జిల్లాలో 56 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందుకోనున్నారు. జిల్లా ఎస్పీ పి జాషువాతో పాటు ఇతర అతిధుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు పోలీసులు అందుకోనున్నారు. పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందిస్తూ అర్హులుగా ఎంపికైన సిబ్బందిని ముందస్తుగా జిల్లా ఎస్పీ అభినందించారు.




కోకనారాయణపాలెం సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కోకనారాయణపాలెం సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండి అంజలీదేవిని రాష్ట్ర గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ సోమవారం సన్మానించారు. ఈ సంద ర్భంగా గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూధనరావు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేముల. సురేష్ రంగబాబు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం. పెదబాబు, కె డి సి సి బ్యాంకు డైరెక్టర్ తలుపుల. వెంకటకృష్ణ , వైస్సార్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటేపల్లి. రత్నరావు,ఎంపీటీసీ జక్కా. ధర్మా రాయుడు, అర్ బి కె చైర్మన్ జంపాన పకీరప్ప, ఉప సర్పంచ్ కటికల. నాగేశ్వరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై మోయలేని విధంగా వేలాది కోట్ల రూపాయల బారా లు మోపి నడ్డివిరగగొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం ఆ పార్టీ నాయకులు సబ్ స్టేషన్ వద్దకు వెళ్లి పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి కరెంటు బిల్లులు దహనం చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఏడీఈకి వినతి పత్రం అందజేశారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బం డే రాఘవ, మండలి రామ్మోహన్రావు, దాసినేని శ్రీని వాసరావు, లుక్కా శ్రీనివాసరావు, సుబ్బారావు, షేక్ బాబావాలి, మొఘల్ మురాద్, పులిగడ్డ నాంచారయ్య పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

సత్యాగ్రహ దీక్షకు అనుమతివ్వాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ ఆక్విడేట్టుకు మరమ్మ తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సోమవారం సాయంత్రం డి.ఎస్.పి మురళీధరకు వినతి పత్రం అందజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీఎస్పీ వద్దకు వెళ్లిన బుద్ధ ప్రసాద్... సీమ ప్రజల జీవనాడి అయిన పులిగడ్డ ఆక్విడెక్టు నిర్వహణ వైసిపి ప్రభుత్వం గడచిన నాలుగేళు ్లగా విస్మరించడంతో దీక్ష పూనుకోవాల్సి వస్తుందని తెలిపారు. వేలాదిమంది రైతులతో తలపెట్టిన రైతు పోరుబాట సత్యాగ్రహ దీక్షకు అనుమతి ఇవ్వాలని డీఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్ రామ్ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, పార్టీ నాయకులు బచ్చు రఘునాథ్, ప్రసాద్, బర్మా శ్రీనివాసరావు, షేక్ బాబావాలి, కోట సాయి, గుడివాక నరహరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులిగడ్డ వద్ద బుద్ధ ప్రసాద్ ఇరిగేషన్ అధికారులను కలిసి ఈనెల 25న ఆక్విడెక్టు పై సత్యాగ్రహ దీక్ష చేపట్టబోతున్నట్లు డి ఈ ఈ రవి కిరణ్ ఏ ఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు లకు వినతి పత్రం అందజేశారు.


డిఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న బుద్ధ ప్రసాద్

సొంత ఖర్చులతో శ్మశానం పనులు



ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలంలోని వెంకట రాఘవపురం శ్మశానవాటిక విషయంలో గ్రామంతో సంబంధం లేని వ్యక్తులు గ్రామంలోని ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని గ్రామ సర్పంచ్ కాకరాల సుబాస్ చంద్రబోస్(సురేష్) ఆరోపించారు. తన సొంత ఖర్చులతో శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు గ్రామస్థులతో శ్రీకారం చుట్టారు. గ్రామంలోని స్మశానవాటిక వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులతో కలిసి సురేష్ మాట్లాడారు. గ్రామంలో పూర్వం నుండి ఉన్న స్మశాన వాటికలోనే గ్రామస్థులు అంత్యక్రియలు నిర్వహించే వారన్నారు. ఇటీవల గ్రామంలో ఉన్న స్మశానవాటిక దగ్గరలో స్వామి అనే కుటుంబ సభ్యులకు చెందిన చెరువు వద్ద పాక ఏర్పాటు చేశారన్నారు. దీని వల్ల స్మశానవాటికకు ఎటువంటి ఇబ్బంది లేదని గ్రామస్తులు ఈ విషయాన్ని ఇటీవల గ్రామంలో పర్యటించిన ఆర్డీవోక తెలిపారన్నారు. అధికారుల సమక్షంలోనే ఇదంతా జరిగిందని గ్రామంలో ఇటీవల పక్క గ్రామానికి చెందిన వ్యక్తి వచ్చి గ్రామస్థులను రెచ్చగొట్టి పాక తొలగించాలని సమావేశాలు పెట్టించా రన్నారు. పోలీసులు సైతం గ్రామానికి వచ్చి విచారణ చేయకుండా అక్రమంగా కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. అదే జరిగితే గ్రామస్తులందరం కలిసి ఎస్పీకి ఫర్యాదు చేస్తామని పేర్కొన్నారు. స్మశానంలో ఉన్న కంచెను తొలగించి గుంతలు పూడ్చి స్మశానాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండవ రాగూర్, అట్లూరి సత్యనారాయణ, పల్లి సీతారామయ్య, గోగుంట రామస్వామి, అందుగుల యాకోబు, సత్యనారాయణ, బావినేని ఏసుబాబు, కడియాల బన్ను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ'లో ఎన్నికలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలనందు సోమవారం విద్యార్థి స్థాయి నుండే విద్యార్థుల్లో క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ అనగాని రవి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు చదువుతూ చదువులతో పాటు సమాజం పట్ల రాజకీయాలు పట్ల ఎలక్షన్స్ పట్ల విద్యార్థి స్థాయిలోనే అవగాహన చేసినందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ భాషా, ఎజిఎం అనిత, ఆర్ఐ సత్తిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

హోంగార్డుకు చెక్కు అందజేత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సుదీర్ఘకాలం పాటు మహిళా హెూంగార్డుగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన డబల్యూహెచ్జి ఎన్ ప్రభావతికు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వన్డే కాంట్రిబ్యూషన్ చెక్కును జిల్లా ఎస్పీ పి జాషువా అందచేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో హెూంగార్డుకు రూ 20,520 చెక్కు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సమస్య వచ్చినా, ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వచ్చి తెలుపాలన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ పోలీస్ కుటుంబ సభ్యులేనని,పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

వీరమ్మ మృతికి పలువురు సంతాపం



పామర్రు: సిపిఎం పామర్రు పట్టణ కమిటీ సభ్యులు, దివంగత యార్లగడ్డ పిచ్చయ్య సతీమణి యార్లగడ్డ వీరమ్మ(60) సోమవారం మృతిచెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. వీరమ్మ సిపిఎం పార్టీ కార్యకర్తల పట్ల ఎంతో ఆదరాభిమానాలతో ఉండేవారు. పిచ్చియ్యకు పార్టీ కార్యక్రమాలలో చేదోడువాదోడుగా ఉండే వారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు యార్లగడ్డ శ్రీనివాసరావు పార్టీ అభిమాని. వీరమ్మ మతిచెందిన విషయం తెలిసిన వెంటనే పామర్రు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఓ. గంగాధర్ (కన్వీనర్). ముళ్ళపూడి విల్సన్, వేము పెదబాబు, కాటూరి నాగభూషణం, ఐ రాజు, మాజీ మండల కార్యదర్శి ధునుకు రఘునాథరావు, తదితరులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియలు మంగళశారం జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని పాలకాయతిప్ప మెరైన్ పోలీస్ స్టేషన్ రికార్డులను సోమవారం కేంద్ర ప్రభుత్వ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధి బసవశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తీర ప్రాంత సర్వేలో భాగంగా పలు గ్రామాలలో వివరాలను సేకరించి ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలకాయ తిప్ప మెరైన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. మెరైన్ సీఐ వల్లభనేని పవన్ కిషోర్, రైటర్ రహమాన్ జానీ పాల్గొన్నారు.

కృష్ణావర్సిటీలో 'మేరీ మట్టి మేరా దేశ్'



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్శిటీ మేరీ మట్టి మేరా దేష్ లో భాగంగా సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. కె. సుందర కష్ణా, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎమ్. శ్రావణి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. స్వరూపా రాణి, యూనిట్ -2 ప్రోగ్రాం ఆఫీసర్ జి. రవి, యూనిట్ -3 ప్రోగ్రాం ఆఫీసర్ ఎ. శివ శేషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వై. కె. సుందర కష్ణ మాట్లాడుతూ మొక్కలు నాటడం అనేది పర్యావరణానికి మేలు చేసే కార్యక్రమం అని విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు.

పాఠశాలకు ఆట పరికరాల వితరణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూలుకు రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్ సహకారంతో ఆట పరికరాలు సోమవారం అందజేశారు. రోటరీ సీనియర్ సభ్యులు టి ఎస్ ఆర్ కే ప్రసాద్ చేతుల మీదుగా పరికరాలను స్కూల్ హెచ్ఎం నరేష్ కు అందించారు. అదేవిధంగా క్యాష్ డిపాజిట్ల పై వచ్చే వడ్డీతో పిల్లలకు నగదు రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు, మాజీ ఎంపీపీ పొట్లూరి బసవ రావు పాల్గొన్నారు.

విఎంసిలో మట్టి కలశం ఏర్పాటు



ప్రజాశక్తి-విజయవాడ: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "మేరీ మిట్టి మేరీ దేశ్ భలో" (నా భూమి-నా దేశం) లో భాగంగా మట్టి కలశం విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం కాంపౌండ్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేశారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగరపాలక సంస్థ అధికారులు వారి చేతుల మీదుగా ఎక్వేరియంలో మట్టిని వేశారు. ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని మేయర్, కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం. ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రమేష్ ఆసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా

'ఆరోగ్యభాగ్యం' పథకం ప్రారంభం


కార్డును ఆవిష్కరిస్తున్న కొనకళ్ల విద్యాధరరావు

- ఇన్, ఔట్ పేషెంట్ వైద్యసేవలపై 25 శాతం రాయితీ
- త్వరలో కేన్సర్ యూనిట్ ప్రారంభానికి సన్నాహాలు
- మేనేజింగ్ డైరెక్టర్ పి.రమేష్‌బాబు

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

రమేష్ ఆసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వైద్య సేవలను విస్తృతం చేయాలనే ఉద్దేశంతో 'ఆరోగ్య భాగ్యం' అనే పథకాన్ని ప్రారంభించినట్లు రమేష్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.రమేష్‌బాబు తెలిపారు. రమేష్ ఆసుపత్రిలో ఆరోగ్య భాగ్యం కార్డు ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ 1988 ఆగస్టు 15వ తేదీన ఆరు పడకలతో రమేష్ హాస్పటల్స్‌ను విజయవాడలో ప్రారంభించినట్లు తెలిపారు. మొదట గుండె జబ్బుల ఆసుపత్రిగా ప్రారంభమై నేడు 750 పడకలతో కోస్టల్ కారిడార్‌లో విస్తరించి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ 35 వసంతాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఆరోగ్య బాగ్యం పథకం ద్వారా ఇన్, ఔట్ పేషెంట్ వైద్య సేవలపై 25 శాతం రాయితీలను అందించనున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో 800 పడకలతో హాస్పటల్‌ను విస్తరించనున్నట్లు తెలిపారు. 400 పడకలతో కొత్త యూనిట్‌ను కేన్సర్, ట్రాన్స్‌ప్లాంట్, మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. రమేష్ హాస్పటల్స్ గ్రూప్‌లో ఉన్న గుంటూరు, విజయవాడ, ఒంగోలు ఆసుపత్రుల్లో కేన్సర్ వైద్య సేవలను త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం 300 రూపాయలు విలువ గల ఆరోగ్య భాగ్యం కార్డును విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం.ఎస్.రామమోహన్‌రావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ ఎం.సి.దాస్, గ్రూప్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

పాడి రైతులకు రూ.15 కోట్లు బోనస్ : చలసాని


మాట్లాడుతున్న చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాడిరైతులకు 2023-24 సంవత్సరంలో మొదటి విడత బోనస్‌గా ఏప్రిల్, మే, జూన్, జూలై నెలలకు సంబంధించి రూ.15 కోట్లు ఇచ్చేందుకు కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గం నిర్ణయించినట్లు అధ్యక్షులు చలసాని ఆంజనేయులు చెప్పారు. సోమవారం పాల ఫ్యాక్టరీలో ఆంజనేయులు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరంలో లీటరకు రూ.8 పాల సేకరణ ధర పెంచటంతో పాటు రూ.50 కోట్ల బోనస్‌ను మూడు విడతలుగా పంపిణీ చేశామన్నారు. పాడి రైతు సంక్షేమ, పశు సంక్షేమం కింద గత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.15 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు కళ్యాణమస్తు పథకం కింద రెండు వేల మంది పాడిరైతు కుటుంబాలకు రూ.20 వేలు విలువ గల బంగారు నాణెంలను, క్షీరబంధు పథకము కింద 1,500 కుటుంబాలకు రూ.50 వేలు చొప్పున అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు వుయ్యూరు అంజిరెడ్డి, అర్జా వెంకట నగేష్, చలసాని చక్రపాణి, యెర్నేని సీతాదేవి, సుబ్బారావు, వేమూరి సాయి వెంకట రమణ, దాసరి వెంకట బాలవర్ధనరావు, పల్లగాని కొండలరావు, బి.సుశీల, బొట్టు రామచంద్రరావు, దుగ్గిరాల మహేష్‌బాబు, పాలడుగు వెంకట రామవరప్రసాద్, నెలకుదిటి నాగేశ్వరరావు, వాణిశ్రీ పాల్గొన్నారు.